శివాజీ మహరాజ్ మార్గంలో నడవాలి


జక్రాన్‌పల్లి : కేశ్‌పల్లిలో..


ధర్పల్లిలో..


నగరంలో శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సాక్షి నెట్‌వర్క్ : ఛత్రపతి శివాజీ జయంతిని రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని బోర్గాం(పి), గాజుల్‌పేట్, నాందేవ్‌వాడ, తదితర ప్రాంతాల్లో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శివాజీ మహరాజ్ మార్గంలో నడవాలని సూచించారు. శివాజీ హిందూ ధర్మ రక్షణ కోసం మొఘలులను ఎదురించి, హిందూ స్వరాజ్య స్థాపనకు తన ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. అలాగే నగరంలోని గౌతంనగర్ ఆరే క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు.


రూరల్: నగరంలో రైల్వేస్టేషన్ వద్ద..


రూరల్: రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో..


సిరికొండ మండల కేంద్రంలో..


ఇందల్వాయిలో..


తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లో..

క్లుప్తంగా

గురుకుల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సయ్యదా అర్షి ఇక్బాల్

డిచ్‌పల్లి: ప్రభుత్వం గురుకుల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని జిల్లా మైనారిటీ గురుకుల పాఠశాలల ఇన్‌చార్జి ఆర్‌సీవో, ప్రిన్సిపల్ సయ్యదా అర్షి ఇక్బాల్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని సాధనకు కృషి చేయాలని సూచించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల/కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడుకోలు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సయ్యదా అర్షి ఇక్బాల్ మాట్లాడుతూ..విద్యార్థులు వార్షిక పరీక్షలు బాగా రాసి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి శ్వేత, ఎస్ ప్రసాద్, కే స్వాతి, సయ్యద్ లయిక్, ప్రణీత్ రెడ్డి, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం


వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సిరికొండ: ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు కారల్ మార్క్స్ ఆరోపించారు. హామీలను అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 20న చేపట్టిన చలో హైద్రాబాద్ వాల్ పోస్టర్లను గడ్కోల్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండలాధ్యక్షుడు నిమ్మల భూమేష్, ఎల్లయ్య, గులాం హుస్సేన్, చిన్న గంగాధర్, నర్సాగౌడ్, జాకీర్, నర్సయ్య, సాయిలు, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం


పశువులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఇన్‌చార్జి పశు వైద్యాధికారి అభిషేక్ ఆవులు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈవో డీఎల్‌డీఏ డాక్టర్ అబ్దుల్ మాజీద్, సూపర్‌వైజర్ కృష్ణ, సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్, గోపాలమిత్రలు రంజిత్, వెంకన్న, వీడీసీ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్, బాలకిషన్, దేవయ్య, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్


పాఠాల గురించి ప్రశ్నిస్తున్న తహసీల్దార్

సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను తహసీల్దార్ రవీందర్‌రావు బుధవారం తనిఖీ చేశారు. పాఠాలు ఎలా బోధిస్తున్నారని ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన సరుకులను వినియోగించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని తహసీల్దార్ ఉపాధ్యాయులను ఆదేశించారు.

రేపు క్యాంపస్‌లో సేవాలాల్ జయంతి


మాట్లాడుతున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణా యూనివర్సిటీలో గిరిజన శక్తి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిస్తున్న సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షుడు శ్రీను రాథోడ్ కోరారు. బుధవారం క్యాంపస్ లో ఆయన మాట్లాడుతూ .. సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు సాగర్ నాయక్, లక్ష్మణ్, పథ్వీ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసిన రిటైర్డ్ ఉద్యోగులు

నిజామాబాద్ నాగారం: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ –రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులలో అనుమతించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ డీఏలను విడుదల చేయించాలని కోరారు.జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు, జిల్లా నాయకులు ఈవిల్ నారాయణ, శిర్ప హనుమాన్లు, ఆకుల నరేందర్, ప్రసాద్ రావు, లావు వీరయ్య, భోజారావు, మధుసూదన్, జార్జ్, రాధాకిషన్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన

నిజామాబాద్‌అర్బన్ : పౌష్టికాహారంపై విద్యార్థులకు జిల్లా ఆరోగ్య విస్తీర్ణాధికారి ఘన్పూర్ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోటగల్లిలో ప్రజారోగ్యం పౌష్టికాహారం అంశంపై హెచ్‌ఎం మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు.

నర్సరీలో మొక్కల పెంపకం భేష్


కలిగోట్‌లో నర్సరీని పరిశీలిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రఫుల్లా

జక్రాన్‌పల్లి: నర్సరీలో ప్రజలకు అవసరమైన మొక్కల పెంపక పనులు భేషుగ్గా ఉన్నాయని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ షఫుల్లా ఐఎఫ్ఎస్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పడకల్, కలిగోట్ గ్రామాల్లో నర్సరీతో పాటు కమ్యూనిటీ జామ మొక్కల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఈత, తాటి మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చనిపోయిన మొక్కల స్థానంలో రెండు మీటర్ల ఎత్తు గలిగిన మొక్కలను పెంచాలన్నారు. ఆయన వెంట స్టేట్ ప్లాంటేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, డీఆర్డీవో సాయగౌడ్, ఏపీడీ ఒంపాల్, ఎంపీడీవో సతీష్‌కుమార్, ఏపీవో రవి, జీపీ కార్యదర్శి భరత్‌కుమార్, టీఏ రాంబాబు తదితరులున్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయం ముస్తాబు


రంగులు వేసిన ఆలయం

సిరికొండ: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం లొంక రామలింగేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు వేసి తీర్చిదిద్దారు. ఆలయానికి వెళ్లే మార్గంలో వర్షాకాలంలో రోడ్డు కోతకు గురైన చోట్ల మరమ్మతులు చేపట్టారు. అన్నదాన మండపంలో సిమెంట్ ఫ్లోరింగ్ చేయించారు. దుకాణాల ఏర్పాటుకు, పార్కింగ్ స్థలాన్ని చదును చేయించారు. సిరికొండలో గల ఉపాలయంలో గ్రానైట్ బండలు వేసి రంగులు వేయించి ఉత్సవాలకు సిద్ధం చేశారు.

ప్రణాళికతో చదివితేనే చక్కని ఫలితాలు



మాట్లాడుతున్న పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శంకర్

రెంజల్(బోధన్): ప్రణాళికతో చదివితేనే పరీక్షల్లో చక్కని ఫలితాలు లభిస్తాయని వక్తలు పేర్కొన్నారు. భయాందోళన చెందకుండా పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. రెంజల్‌లోని పీఎంశ్రీ హైస్కూల్‌లో బుధవారం పదోతరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలుతో పాటు పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఆంజనేయులు, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శంకర్‌లు మాట్లాడుతు సమాజంలో గుర్తింపు చదువు ద్వారా లభిస్తుందన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్, వీరన్నగుట్ట హెచ్‌ఎం అశ్వర్, పీడీ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి కృష్ణవేణి పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్స్, రెయిన్బో స్కూల్స్ చైర్మన్ షరీఫ్, డైరెక్టర్ బాలాజీ, ప్రిన్సిపల్ మహమ్మద్ మీన్హాజ్, డైరెక్టర్లు హరి, విజయ్ కర్తన్, నాగేశ్వర్ రావు, మోహిసిన్ తదితరులున్నారు.

బై బ్యాక్ ఒప్పందాన్ని ఉల్లంఘించిన సీడ్ ఆర్గనైజర్


సాగు చేసిన మొక్కజొన్న పంట వద్ద నవీన్

పెర్కిట్(ఆర్మూర్): సీడ్ ఆర్గనైజర్ బైబ్యాక్ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన జోరిగే నవీన్ అనే రైతు ఆందోళన చెందుతున్నాడు. జగిత్యాల జిల్లాకు చెందిన ఒక సీడ్ ఆర్గనైజర్ చేపూర్‌లో విత్తనోత్పత్తి మొక్కజొన్న సాగు చేయడానికి ఏజెంట్లను నియమించుకుని రైతుల ద్వారా సాగు చేయడానికి గతేడాది అక్టోబరులో బై బ్యాక్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. క్వింటాల్‌కు రూ.3,500 ధర చెల్లిస్తానని రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. సీడ్ ఆర్గనైజర్‌ను నమ్మి గ్రామానికి చెందిన నవీన్ మూడు ఎకరాలు కౌలు తీసుకుని విత్తనోత్పత్తి మొక్కజొన్నను సాగు చేశాడు. సీడ్ ఆర్గనైజర్ సూచించిన విధంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాడు. తీరా పంట చేతికి వచ్చాక సదరు సీడ్ ఆర్గనైజర్ ఒప్పందం ప్రకారం క్వింటాకు రూ.3,500 చెల్లించి పంటను కొనుగోలు చేయాల్సి ఉండగా ముఖం చాటేస్తున్నట్లు నవీన్ వాపోతున్నాడు. ఈ విషయమై ఫోన్ ద్వారా నిలదీయగా ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకోమని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నట్లు నవీన్ ఆరోపించారు. సీడ్ ఆర్గనైజర్ నిర్వాకంతో విత్తనోత్పత్తి పంటను అమ్ముకోలేక, కౌలు డబ్బులు చెల్లించలేక తీవ్రంగా నష్టపోతున్నట్లు నవీన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వ్యవసాయ శాఖ అధికారులు జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయించాలని రైతు కోరుతున్నాడు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారించాలి


ఆర్మూర్‌లో ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పిస్తున్న డీఈవో అశోక్

ఆర్మూర్‌టౌన్: సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ప్రజలు నివారించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ శ్రమించాలని సూచించారు. పట్టణంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం ప్రారంభించి పర్యావరణంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ పాఠశాలల హెచ్‌ఎం వనజ, లక్ష్మీనర్సయ్య, గంగాధర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ తదితరులున్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం


సిరికొండలో ప్రచారం చేస్తున్న నాయకులు

సిరికొండ: మండల కేంద్రంతో పాటు గడ్కోల్, మైలారం, రావుట్ల, కుర్దుల్‌పేట్, తూంపల్లి, కొండాపూర్ తదితర గ్రామాల్లో బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పట్టభద్రులను కలిసి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని, కరపత్రాలను పంచారు. సీనియర్ నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రుమాండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, లింబాద్రి, రంజిత్‌రెడ్డి, గోపి, గంగామురళి పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

నిజామాబాద్‌అర్బన్ : నగరంలోని విజయ్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గంగాధర్‌పై పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం సౌమ్య రెండవ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు సంబంధించిన స్థలంలో మున్నూరు కాపు సంఘం నాయకులు వాణిజ్య దుకాణాల నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు యత్నించారు. ఇందుకు సంబంధించి పాఠశాల హెచ్‌ఎం అనుమతి కోసం సంతకం చేయాలని ఒత్తిడి చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధించి స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టకూడదని చెప్పిన వినడం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఇన్‌చార్జి హెచ్‌ఎం పేర్కొన్నారు.

మాల మహానాడు ధర్పల్లి మండల అధ్యక్షుడిగా దేవతి లక్‌పతి


దేవతి లక్‌పతికి నియామకపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్

నిజామాబాద్‌నాగారం: మాల మహానాడు ధర్పల్లి మండల అధ్యక్షుడిగా దేవతి లక్‌పతి, జిల్లా కార్యదర్శిగా ఎడ్ల రాజేశ్వర్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం మాల మహానాడు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్ వారికి నియామక పత్రాలు అందజేశారు. ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, జిల్లా ఉపాధ్యక్షులు తాటి రాజు, అధికార ప్రతినిధి రమేష్‌లు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మృతి

డిచ్‌పల్లి : మాధవనగర్ సాయిబాబా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొత్త సత్యనారాయణ గుప్తా (60) అనారోగ్యంతో మృతిచెందారు. అనారోగ్యానికి గురైన ఆయనను చికిత్స నిమిత్తం నిజామాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. బుధవారం డిచ్‌పల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు.

గంజాయి వినియోగాన్ని అరికట్టాలి



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ జీపీ కార్యాలయంలో గంజాయి వినియోగాన్ని అరికట్టడానికి పోలీసులు బుధవారం సమావేశం నిర్వహించా రు. ఈసందర్భంగా ఏఎస్ఐ చిన్నయ్య మాట్లాడుతూ యువత భవిష్యతును నాశనం చేస్తున్న గంజాయి అక్రమ రవాణాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. గంజాయి రవాణ స మాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి రాజ లింగం, కారోబార్ సంతోష్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వారాహి మాత ఆలయ నిర్మాణ పనులు పరిశీలన


ఆలయ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న వామనాశ్రమ మహా స్వామి

సుభాష్‌నగర్: నగరంలోని అమ్మనగర్ (అమ్మ వెంచర్)లో రూపుదిద్దుకుంటున్న వారాహి మాత ఆలయ నిర్మాణ పనులను వైశ్య కుల గురువు శ్రీ సంస్థాన్ అలా త్రిపుర పీఠాధిపతి అలా త్రిపుర వామనాశ్రమ మహాస్వామి బుధవారం పరిశీలించారు. అలా త్రిపుర వామనాశ్రమ మహాస్వామికి ఆలయ కమిటీ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ గుప్తా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించి, పలు సూచనలు, సలహాలు చేశారు. గోశాలను సందర్శించి ప్రత్యేక పూజలుచేశారు.

బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చండి


మాజీ మంత్రి కేటీఆర్‌తో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు

నిజామాబాద్ అర్బన్: బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చాలని జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు నియోజకవర్గాలకు జిల్లాలకు, ఇన్‌చార్జిలను పర్మినెంట్‌గా నియమించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు 2004 నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించాలని లేఖలో పేర్కొన్నారు. అనంతరం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌ను వారు కలిశారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

బాల్కొండ: పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల జాబితా పరిశీలన కోసం బాల్కొండ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో రాజేశ్వర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో మోడల్ పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నల్ మార్కుల జాబితాను పరిశీలించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,400	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	82,510	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	110
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)- 11.00, 1.40, 10.20 తండేల్(తెలుగు)-4.35, 7.30
స్క్రీన్-2	తండేల్(తెలుగు)-11.00,1.45,7.40, 10.20 -ఛావా(హిందీ)-4.30
స్క్రీన్-3	లైలా(తెలుగు)-10.45,1.45,7.35, 10.20 బ్రహ్మ ఆనందం(తెలుగు)- 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కెప్టెన్ అమెరికా(తెలుగు)-10.45, 7.20 లైలా(తెలుగు)-1.25 తండేల్(తెలుగు)-4.15, 10.00
స్క్రీన్-2	ఛావా(హిందీ)-10.00, 4.00, 10.25 కెప్టెన్ అమెరికా(3డీ తెలుగు)-1.20 తండేల్(తెలుగు)-7.25
స్క్రీన్-3	తండేల్(తెలుగు)-10.30 నిదురించు జహాపన(తెలుగు)-1.35 లైలా(తెలుగు)-4.10 ఛావా(హిందీ)-7.00 సనమ్ తేరి కసమ్(హిందీ)-10.20
స్క్రీన్-4	తల(తెలుగు)-10.55 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-1.35, 7.40 - బ్రహ్మ ఆనందం(తెలుగు)-4.35 లైలా(తెలుగు)-10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	లైలా (తెలుగు)
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)